## కమ్యూనిటీ హాల్‌కు నిధులు మంజూరు చేయాలి



ప్రభుత్వ విప్ గంపగోవర్ధన్‌ను కలిసిన దేవునిపల్లి వీడీసీ సభ్యులు

కామారెడ్డి, అక్టోబర్ 8 : కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని దేవునిపల్లిలో రూ.60 లక్షల వ్యయంతో చేపట్టిన శ్రీమల్లికార్జున స్వామి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి మరిన్ని నిధులు మంజూరు చేయాలని కోరుతూ వీడీసీ సభ్యులు ప్రభుత్వ విప్ గంపగోవర్ధన్‌ను కోరారు. ప్రభుత్వ విప్‌ను ఆయన నివాసంలో ఆదివారం కలిశారు. పేదల ప్రజలు అన్ని విధాలుగా ఉపయోగించుకోవడానికి ఈ కమ్యూనిటీ హాల్‌ను నిర్మించామని, ప్రతి ఒక్కరూ ప్రోత్సాహం అందించారని సభ్యులు విప్‌నకు వివరించారు. హనుమాన్ ఆలయానికి రేకుల షెడ్డుకు విప్ సహకారం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కమ్యూనిటీ హాల్‌కు త్వరలో నిధులు మంజూరు చేయిస్తానని చెప్పినట్లు సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో దేవునిపల్లి వీడీసీ అధ్యక్షుడు మర్కంటి స్వామి, ఉపాధ్యక్షుడు రాజుపాటిల్, ప్రధాన కార్యదర్శి నవీన్, గుడెల్లి గంగారాం, వంగ రాహుల్, లద్దూరి కృష్ణయాదవ్, శ్రీకాంత్ చారి, బాలన్న, స్వామి, ప్రభాకర్‌రావు, కుసుమ రాజు తదితరులు పాల్గొన్నారు.

## కుర్మ యువ చైతన్య సమితి నూతన కార్యవర్గం



నియామక పత్రాలు అందజేస్తున్న కుర్మ యువ చైతన్య సమితి బాధ్యులు

భిక్కనూరు, అక్టోబర్ 8 : భిక్కనూరు మండల పరిధిలోని ఇసన్నపల్లి గ్రామ నూతన కార్యవర్గాన్ని కుర్మ యువ చైతన్య సమితి (కేవైసీఎస్) కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు సంజీవ్ ఆధ్వర్యంలో స్థానిక కుర్మ సంఘం భవనం వద్ద ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా సాగర్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నర్సింహులు, సభ్యులుగా రాములు, మల్లేశ్, కనకరాజు, మహేశ్‌ను ఎన్నుకున్నారు. వీరికి నియామకపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్స్ అంబల్ల నిఖిల్, మహేశ్, జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రోల్ల స్వామి, గంగాధర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రవి, ఉపాధ్యక్షుడు నర్సింహులు, సభ్యుడు చెట్కూరి శివరాజు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి సబ్సిడీపై శనగ విత్తనాల పంపిణీ

రాజంపేట్, అక్టోబర్ 8 : రాజంపేటతోపాటు ఆర్గొండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పరిధిలోని రైతులకు సబ్సిడీపై శనగ విత్తనాలను సోమవారం నుంచి పంపిణీ చేయనున్నట్లు రాజంపేట సొసైటీ చైర్మన్ నల్లవెల్లి అశోక్, ఆర్గొండ సొసైటీ చైర్మన్ కంది శివరాములు ఒక ప్రకటనలో తెలిపారు. అవసరమైన రైతులు ఆధార్ కార్డు, పట్టాపాస్ పుస్తకాల జిరాక్సులు తీసుకొని వచ్చి శరగ విత్తనాలను తీసుకెళ్లాలని పేర్కొన్నారు.

# సభాపతి బిజీబిజీ..

- నస్రుల్లాబాద్, బీర్కూర్ మండలాల్లో పర్యటన
- పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి



మిర్జాపూర్‌లో మాట్లాడుతున్న స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి

నస్రుల్లాబాద్/బాన్సువాడ, అక్టోబర్ 8 : సభాపతి పోచారం శ్రీనివాసరెడ్డి ఆదివారం బిజీబిజీగా గడిపారు. జిల్లా కేంద్రంతోపాటు నస్రుల్లాబాద్, బీర్కూర్ మండలాల్లో పర్యటించారు. నస్రుల్లాబాద్ మండలంలోని మిర్జాపూర్ గ్రామంలో రూ.16 లక్షలతో నిర్మించిన పంచాయతీ భవనం, రూ.16 లక్షలతో నిర్మించిన, ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్ర భవనం, రూ.38.5లక్షలతో నిర్మించిన 700 మెట్రిక్ టన్నుల సామర్థ్యం ఉన్న వ్యవసాయ గిడ్డంగిని ప్రారంభించారు. బీర్కూర్ మండలంలోని వీరాపూర్ గ్రామంలో రూ.20 లక్షలతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనం, రూ.26 లక్షలతో నిర్మించిన వాటర్ ట్యాంకు, రూ.10 లక్షలతో నిర్మించిన అంగన్‌వాడీ భవనం, రూ.20 లక్షలతో నిర్మించిన గోసంగి భవనం, ప్రహరీ, రూ. 5లక్షలతో నిర్మించిన స్కూల్ ప్రహరీని ప్రారంభించారు. తెలంగాణ రాకముందు, వచ్చిన తర్వాత గ్రామాల అభివృద్ధి, సంక్షేమ రంగాలకు వచ్చిన నిధుల్లో భారీగా తేడా తెలుస్తున్నదని ఈ సందర్భంగా స్పీకర్ పేర్కొన్నారు. బీర్కూర్ మండలంలోని బరంగేడ్గి గ్రామంలో స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి పర్యటించారు. అభివృద్ధి పనులను ప్రారంభించారు. ముందుగా సర్పంచ్ పసుపుల లక్ష్మీరమేశ్ మృతికి సంతాపంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. కార్యక్రమంలో ఎంపీపీలు పాల్త్య విఠల్, రఘు, జడ్పీటీసీ సభ్యురాలు స్వరూప, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెర్క శ్రీనివాస్, సర్పంచులు పురం లక్ష్మి, సాయిరాం, మాజీ జడ్పీటీసీ సభ్యుడు ద్రోణవల్లి సతీశ్, విండో చైర్మన్ మారుతి, ఎంపీటీసీ సందీప్, మండల కోఆప్షన్ సభ్యుడు ఆరిఫ్, మన్నాన్, అంజాగౌడ్, బరంగేడ్గి గ్రామ ఇన్‌చార్జి సర్పంచ్ నాచారం రాములు, ఎంపీటీసీ గంగామణిగంగారాం, గ్రామ శాఖ అధ్యక్షుడు నాగుగొండ, రైతుబంధు సమితి సభ్యుడు గంగాధర్, నాయకులు పురం వెంకటి, శ్రీనివాస్, శశికాంత్, రాంబాబు, మురళి, దేవానంద్‌దేశాయ్, లాలయ్య, మారుతి, లక్ష్మణ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎడ్యుకేషనల్ హబ్‌గా బాన్సువాడ

బాన్సువాడ, అక్టోబర్ 8 : బాన్సువాడ ప్రాంతం ఒకప్పుడు ఒక్కటే జూనియర్ కళాశాల ఉండి, విద్యావ్యవస్థలో వెనకంజలో ఉండేదని, నేడు స్వరాష్ట్రంలో బాన్సువాడలో 31 కళాశాలలతో ఎడ్యుకేషనల్ హబ్‌గా నిలిపామని స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి అన్నారు. బాన్సువాడలోని అప్నా ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం నిర్వహించిన ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 1993–94 సంవత్సరంలో చంద్రబాబు నాయుడు సీఎంగా ఉన్న హయాంలో బాన్సువాడ ప్రాంతంలో డిగ్రీ కళాశాల ఏర్పాటుకు కృషి చేశానని తెలిపారు. ఈ ప్రాంతంలో శ్రీరాంనారాయణ ఖేడియా 12 ఎకరాల సొంత స్థలాన్ని డిగ్రీ కళాశాలకు ఇచ్చారని తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఎస్ఆర్ఎన్‌కే పేరును పెట్టినట్లు తెలిపారు. కళాశాల ప్రారంభంలో మొదటి సంవత్సరం డిగ్రీ చదివిన వారు పాఠశాలలను ఏర్పాటు చేసి ఇతరులకు ఉపాధి అందించడం అభినందనీయమని అన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులకు ఆయా గ్రామాల్లో వారి ఆర్థిక పరిస్థితులను పరిశీలించి, అర్హులైన వారికి గృహ సముదాయం కోసం కృషి చేస్తానని చెప్పారు. బాన్సువాడలో స్పీకర్ పోచారం సహకారంతో నిర్వహించిన పీబీఆర్ కోచింగ్ సెంటర్‌లో శిక్షణ పొంది, కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపికైన విద్యార్థిని స్పీకర్ సన్మానించారు. ఈ సందర్భంగా స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డిని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా కన్వీనర్ డాక్టర్ అంజిరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు ఏర్వాల కృష్ణారెడ్డి, పిట్ల శ్రీధర్, వాహబ్, టెస్మా రాష్ట్ర సెక్రటరీ ఎస్.ఎన్ రెడ్డి, రామచంద్రారెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఆనంద్‌రావు, పాశం రాజిరెడ్డి, జిన్న జగదీశ్వర్, మహేందర్, పంతులు నరేశ్, యాదగిరి, యజ్ఞ, రవి, విజయ్‌కుమార్, షేక్ లడ్డు తదితరులు పాల్గొన్నారు.



బాన్సువాడలో స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డిని సన్మానిస్తున్న ప్రైవేట్ పాఠశాలల యాజమానులు

## యువకుడికి సన్మానం

భిక్కనూరు, అక్టోబర్ 8 : ఇటీవల విడుదలైన పోలీస్ కానిస్టేబుల్ ఫలితాల్లో కానిస్టేబుల్‌గా ఎంపికైన భిక్కనూరుకు చెందిన కుర్మ దావాజి హరీశ్‌ను స్థానిక కుర్మ సంఘం, జిల్లా కుర్మ యువ చైతన్య సమితి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మాంచారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ బోడ నరేశ్, కుర్మ చైతన్య సమితి జిల్లా అధ్యక్షుడు సంజీవ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నిఖిల్, మహేశ్, ఉపాధ్యక్షులు గంగాధర్, స్వామి, మండల ఉపాధ్యక్షుడు నర్సింహులు, రవి, కేవైసీఎస్ సభ్యులు చెట్కూరి రాజు, భీంరాజ్ సాయిలు, మల్లయ్య, బీరయ్య, పరశురాములు, సురేశ్, రాకేశ్, ప్రశాంత్, శ్రావణ్, తిరుపతి, నరేశ్, కుల పెద్దలు పాల్గొన్నారు.



హరీశ్‌ను సన్మానిస్తున్న కుర్మ సంఘం, యువ చైతన్యసమితి సభ్యులు

## బాన్సువాడ పట్టణాభివృద్ధికి స్పీకర్ కృషి



పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ గంగాధర్

బాన్సువాడ టౌన్, అక్టోబర్ 8 : బాన్సువాడ పట్టణాభివృద్ధికి స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని మున్సిపల్ చైర్మన్ గంగాధర్ అన్నారు. బాన్సువాడ మున్సిపల్ పరిధిలోని తాడ్కోల్ ప్రధాన రహదారి నర్సింగ్‌రావు ధర్మకాంట నుంచి వారసంతకు వెళ్లే దారి వరకు రూ.50 లక్షలతో చేపట్టిన డ్రైనేజీ నిర్మాణ పనులను మున్సిపల్ చైర్మన్ గంగాధర్ ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్పీకర్ ప్రత్యేక కృషితో కావాల్సిన నిధులు మంజూరు చేయడంతో తక్కువ సమయంలోనే బాన్సువాడ అభివృద్ధిలో ముందంజలో ఉందని అన్నారు. స్పీకర్ పోచారంతోపాటు పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను అనునిత్యం పర్యవేక్షిస్తూ తగు సలహాలు సూచనలు చేస్తున్న డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పట్టణ పరిధిలో 80 శాతం నూతన డ్రైనేజీలు, సీసీ రోడ్ల నిర్మాణం పూర్తయ్యిందని, మిగిలిన వాటిని కూడా త్వరలోనే పూర్తి చేస్తామని తెలిపారు. నాయకులు బిట్ల రమేశ్, కనుకుంట్ల రాజు, యూనూస్ తదితరులు పాల్గొన్నారు.

## చుక్కాపూర్‌లో భక్తుల సందడి

మాచారెడ్డి, అక్టోబర్ 8 : మండలంలోని చుక్కాపూర్ అటవీ ప్రాంతంలో కొలువైన శ్రీలక్ష్మీనృసింహస్వామి ఆలయానికి ఆదివారం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు చేశారు. జిల్లాతోపాటు ఇతర జిల్లాల నుంచి భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకొని ఒడిబియ్యం, పట్టెనామాలు, కోరెమీసాలు, కండ్లు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

# బతుకమ్మ చీరల పంపిణీ

బాన్సువాడ రూరల్/బాన్సువాడ టౌన్/మాచారెడ్డి, అక్టోబర్ 8 : బాన్సువాడలో నూతనంగా నిర్మించిన మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ గంగాధర్ బతుకమ్మ చీరలను ఆదివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమేశ్, కౌన్సిలర్లు హకీం, నర్సగౌండ, ఆర్పీ వనజ, మహిళలు పాల్గొన్నారు. బాన్సువాడ మండలం బోర్లం క్యాంపులోని గ్రామ పంచాయతీ భవనంలో ప్రభుత్వం సరఫరా చేసిన బతుకమ్మ చీరలను సర్పంచ్ నాన్కుబాయి, ఎంపీటీసీ సభ్యురాలు పాల్త్య యశోద మహిళలకు అందజేశారు. కార్యక్రమంలో వార్డు సభ్యురాలు బశవ్వ పాల్గొన్నారు. మాచారెడ్డి మండలంలోని సోమార్‌పేట గ్రామంలో బతుకమ్మ చీరలను రైతుబంధు సమితి మండల కన్వీనర్ భూక్యా నర్సింహులు, సర్పంచ్ నీలాబాయి బతుకమ్మ చీరలను ఆదివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మోహన్, రాజు తదితరులు పాల్గొన్నారు.



బాన్సువాడలో మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ గంగాధర్



బోర్లం క్యాంపులో మహిళలకు బతుకమ్మ చీరలను అందజేస్తున్న సర్పంచ్ నాన్కుబాయి, ఎంపీటీసీ యశోద



సోమార్‌పేటలో చీరలను పంపిణీ చేస్తున్న నాయకులు